# విశాల భారతి

తెలుగు దిన పత్రిక

epaper:vishalabharati.com

గురువారం, హైదరాబాద్ 24.07.2025 | 24 క్యారెట్లు 10,233.00 | కిలో వెండి 1,29,000 | 27 °C | సంపుటి:3 | సంచిక:206

www.vishalabharati.com



4 లో

## ప్రై ఓవర్లును ఆకస్మికతనికి చేసిన హైడ్రా కమిషనర్ రంగనాథ్

- రాష్ట్రంలో రానున్న రోజుల్లో భారీ వర్షాలు
- బంగాళాఖాతంలో అల్పపీడన ద్రోణి
- భారత వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ
- ఆరు జిల్లాలకు అత్యంత భారీ వర్ష సూచన
- 20 సెంటీమీటర్లకు పైగా వర్షపాతం
- లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి
- జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు విజ్ఞప్తి

## తెలంగాణపై వరుణుడి ఉగ్రరూపం..!

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**
తెలంగాణ రాష్ట్రంలో రానున్న రోజుల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసింది. ముఖ్యంగా ఉత్తర తెలంగాణలోని ఆరు జిల్లాలకు అత్యంత భారీ వర్ష సూచన (రెడ్ అలర్ట్) జారీ చేసింది.. అంటే ఈ ప్రాంతాల్లో 20 సెంటీమీటర్లకు పైగా వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని పేర్కొంది. ఈ వర్షాల ప్రభావంతో లోతట్టు ప్రాంతాలు, నదీ పరీవాహక ప్రాంతాల్లోని



మిగతా 2 లో

## బీజేపీలోకి రాజాసింగ్ రీఎంట్రీ..?



- బీజేపీలో మళ్లీ చేరేందుకు రాజాసింగ్ ప్రయత్నాలు
- మద్దతుగా నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్
- రాజా భాయ్ ఎక్కడున్నా గౌరవిస్తామన్నారు
- బీజేపీ నుంచి ఆయన సస్పెండ్ కాలేదు
- రాజీనామా మాత్రమే చేశారని గుర్తుచేశారు
- సిద్ధాంతాలు ఉన్న వ్యక్తి అని తెలిపారు

**విశాలభారతి స్టేట్ బ్యూరో:**
బీజేపీ అధిష్టానం వైఖరిపై అలిగి ఆ పార్టీకి గుడ్ బై చెప్పేసిన గోషా మహల్ ఎమ్మెల్యే రాజా సింగ్ తిరిగి ఆ పార్టీలో చేరేందుకు ప్రయత్నాలు చేస్తున్నారా ? పార్టీ నుంచి తనంతట తానే వెళ్లిపోయిన రాజా సింగ్ విషయంలో బీజేపీలోని పలువురు నేతలకు సానుభూతి ఉందా ? అదే


మిగతా 2 లో




- బిల్లును రాష్ట్రపతి ఆమోదం కోసం పంపాము
- బిల్లుకు మద్దతు ఇచ్చి మాట మారుస్తున్నారు
- తెలంగాణకు ఒక న్యాయం ఉంటుందా
- సెప్టెంబర్ లోపు తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికలు
- కిషన్ రెడ్డి, బండి సంజయ్ బిల్లుకు మద్దతు తెలపాలి

**విశాలభారతి, ఢిల్లీ :**
విద్య, ఉద్యోగ, స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ రూపొందించిన బిల్లు విషయంలో భారతీయ జనతా పార్టీ ద్వంద్వ వైఖరి అవలంబిస్తోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. అసెంబ్లీ ఆమోదించిన బిల్లును రాష్ట్రపతి ఆమోదం కోసం పంపించినట్లు చెప్పిన సీఎం.. కేంద్రంలోని విపక్ష కూటమి నేతలను కూడగట్టే ప్రయత్నం చేస్తున్నట్లు తెలిపారు. ఈ మేరకు ఢిల్లీలో మీడియాతో మాట్లాడిన ఆయన బీజేపీపై తీవ్ర స్థాయిలో విమర్శలు చేశారు.

.. మిగతా 2 లో

# కేంద్రం మెడలు వంచుతాం: సీఎం రేవంత్

## బీసీల రిజర్వేషన్‌పై బీజేపీ ద్వంద వైఖరి



## ఫోన్ ట్యాపింగ్ కేసులో వేధిస్తున్నారు: ఎస్ఐబీ మాజీ చీఫ్

- ఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రధాన నిందితుడు
- సుప్రీం కోర్టును ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్
- సిట్ అధికారులు తనను వేధిస్తున్నారంటూ పిటిషన్
- సిట్ విచారణకు ఆగస్టు 4న ప్రభాకర్ రావు
- రాష్ట్రంలో ప్రకంపనలు సృష్టిస్తోన్న ఫోన్ ట్యాపింగ్ కేసు
- సిట్ అధికారులు 600 మందికి పైగా ఈ కేసులో విచారణ

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**
ఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్ రావు మరోసారి సుప్రీంకోర్టును ఆశ్రయించారు. విచారణకు పిలిచి సిట్ అధికారులు తనను వేధిస్తున్నారంటూ పిటిషన్ దాఖలు చేశారు. ఆగస్టు 4న ప్రభాకర్ రావు పిటిషన్ విచారణకు రానున్నట్లు తెలుస్తోంది. ఈ కేసులో ప్రభాకర్ రావును అరెస్ట్ చేయకుండా కల్పించిన వెసులుబాటును కొట్టేయ్యాలంటూ సిట్ కూడా సుప్రీంకోర్టును ఆశ్రయించింది.

2 లో



- ప్రభుత్వం త్వరలో మహిళలకు గుడ్ న్యూస్ చెప్పనుంది
- రూ. 2,500 పథకంపై క్లారిటీ ఇవ్వనుంది
- ఈ నెల 25 న జరిగే క్యాబినెట్ భేటీలో చర్చ
- సీఎస్ సంబంధిత అధికారులకు సూచించారు
- బీసీ రిజర్వేషన్ ఆర్డినెన్స్ గవర్నర్ వద్ద పెండింగ్‌లో ఉంది

## గుడ్ న్యూస్.. అకౌంట్ లోకి రూ. 2,500

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**
తెలంగాణ ప్రభుత్వం త్వరలో మహిళలకు గుడ్ న్యూస్ చెప్పనుంది. మహాలక్ష్మి పథకంలో భాగంగా మహిళలు ఎప్పటి నుంచో ఎదురుచూస్తున్న రూ. 2,500 పథకంపై క్లారిటీ ఇవ్వనుంది. ఈ నెల 25 న జరిగే క్యాబినెట్ భేటీలో ఈ పథకంపై చర్చించనున్నారు. అన్ని విభాగాల నుంచి క్యాబినెట్ భేటీకి నివేదికలు పంపించాలని ఇప్పటికే సీఎస్ రామకృష్ణారావు సంబంధిత అధికారులకు సూచించారు. అటు బీసీ రిజర్వేషన్ ఆర్డినెన్స్ గవర్నర్ వద్ద పెండింగ్ లో ఉన్న నేపథ్యంలో దానిపైనా చర్చించే

.. మిగతా 2 లో

## భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు

**రాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యదర్శి పాలడుగు నాగార్జున**



**పెద్ద అంబర్ పేట్,విశాల భారతి :** భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి జన్మదిన సందర్భంగా మర్యాదపూర్వకంగా పెద్ద మరిపెడ మున్సిపాలిటీలోని తన క్యాంపు కార్యాలయం నందు కలిసి వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగిందని తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యదర్శి పాలడుగు నాగార్జున తెలిపారు.

# గుడ్ న్యూస్.. అకౌంట్ లోకి రూ. 2,500

(మొదటి పేజీ తరువాయి)

అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు రిజర్వేషన్లు కల్పించే విషయంపై ప్రభుత్వం దృష్టి సారించిన విషయం తెలిసిందే.

తెలంగాణ రాష్ట్రంలో మహిళల అభివృద్ధికి పెద్దపీట వేస్తోంది ప్రభుత్వం. ఎన్నికల్లో ఆరు గ్యారంటీల ద్వారా ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేర్చుకుంటూ వస్తోంది. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం అమలు చేశారు. ఆ తర్వాత 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ప్రారంభించారు. అనంతరం రూ. 500 లకే గ్యాస్ సిలిండర్ పథకాన్ని ప్రారంభించారు. తాజాగా మహాలక్ష్మి పథకంలో మరో విభాగం అయిన మహిళలకు రూ. 2,500 పథకం అమలు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధం అవుతోంది. ఈ మేరకు ఈ నెల 25 న జరిగే క్యాబినెట్ భేటీలో ఈ పథకంపై చర్చించనున్నారు.

తెలంగాణలోని కోటి మంది మహిళలను కోటీశ్వరులనే చేయడమే తమ ప్రభుత్వ ధ్యేయం అని సీఎం రేవంత్ రెడ్డి ఇప్పటికే ప్రకటన చేశారు. ఈ క్రమంలోనే తాజాగా మహాలక్ష్మి పథకంలో భాగంగా 18-55 ఏళ్ల మహిళలకు నెలకు రూ. 2,500 ఆర్థిక సాయం అందించే దిశగా కాంగ్రెస్ సర్కార్ సిద్ధం అవుతోంది.

ఈ మేరకు అధికారులు విధి విధానాలను రూపొందిస్తున్నారు. ఈ మేరకు ఈ నెల 25 న



జరిగే క్యాబినెట్ భేటీలో ఈ పథకంపై పూర్తి స్థాయిలో చర్చించనున్నట్లు తెలుస్తోంది. స్థానిక సంస్థల ఎన్నికలకు ముందే ఈ పథకాన్ని ప్రవేశపెట్టాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. ఇప్పటికే అధికారులు సెర్ప్, మెప్మా నుంచి మహిళల వివరాలను తీసుకున్నట్లు సమాచారం అందుతోంది. తెల్ల రేషన్ కార్డు కలిగిన మహిళలను లబ్ధిదారులుగా ఎంపిక చేయనున్నట్లు సమాచారం.

మరోవైపు మహిళా స్వయం సహాయక సంఘాలకు వడ్డీలేని రుణాల చెక్కులను ఇటీవల పంపిణీ చేసింది రాష్ట్ర ప్రభుత్వం. ఈ నెల 18 లోపే మహిళా సంఘాల ఖాతాల్లో వడ్డీ సొమ్ము జమ చేసింది. ఈ పథకం కోసమే రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల రూ.344 కోట్లు విడుదల చేసింది. ఇందులో రూ.300 కోట్లు గ్రామీణ మహిళా సంఘాలకు, రూ.44 కోట్లు పట్టణ మహిళా సంఘాలకు విడుదల చేసింది.

## ఫోన్ ట్యాపింగ్ కేసులో వేధిస్తున్నారు: ఎస్ఐబీ మాజీ చీఫ్

- ఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రధాన నిందితుడు
- సుప్రీం కోర్టును ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్
- సిట్ అధికారులు తనను వేధిస్తున్నారంటూ పిటిషన్
- సిట్ విచారణకు ఆగస్టు 4న ప్రభాకర్ రావు
- రాష్ట్రంలో ప్రకంపనలు సృష్టిస్తోన్న ఫోన్ ట్యాపింగ్ కేసు
- సిట్ అధికారులు 600 మందికి పైగా ఈ కేసులో విచారణ



తెలంగాణ రాష్ట్రంలో ప్రకంపనలు సృష్టిస్తోన్న ఫోన్ ట్యాపింగ్ కేసు విచారణ ఇంకా కొనసాగుతూనే ఉంది. ఇప్పటికే సిట్ అధికారులు 600 మందికి పైగా ఈ కేసులో విచారణ నిర్వహించారు. ఇప్పటికి కూడా చాలా మందికి నోటీసులు పంపిస్తున్నారు. తాజాగా మాజీ ఐపీఎస్ ఆర్. ప్రవీణ్ కుమార్‌కు కూడా సిట్ నోటీసులు అందజేసింది. అయితే ఇప్పటి వరకు ఆయన వాటికి స్పందించలేదు.

ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో ప్రభాకర్ రావుపై కేసు నమోదు కాగానే.. ఆయన విదేశాలకు పారిపోయారు. అయితే పోలీసుల నుంచి ఒత్తిడితో పాటు అరెస్టు చేయకూడదు అంటూ సుప్రీం కోర్టు రక్షణ కల్పించడంతో ఆయన తిరిగి హైదరాబాద్ వచ్చారు. ఇప్పటికే సిట్ అధికారులు ప్రభాకర్ రావును పలుమార్లు విచారించినా మళ్లీ మళ్లీ రమ్మని చెప్పడంతో సుప్రీంకోర్టులో మరో పిటిషన్ వేశాడు. ఈ కేసులో ప్రభాకర్ రావు దర్యాప్తునకు సహకరించడం లేదంటూ సిట్ అధికారులు చెబుతున్నారు.

ఇదే కేసులో కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్‌కు కూడా సిట్ అధికారులు నోటీసులు ఇచ్చారు. జూలై 24న విచారణకు హాజరై వాంగ్మూలం ఇవ్వాలని సిట్ కోరగా.. ఆ నోటీసులపై బండి జూలై 23న స్పందించారు. వర్షాకాల పార్లమెంట్ సమావేశాలు జరుగుతున్న నేపథ్యంలో జూలై 28న విచారణకు హాజరవుతానని తెలిపారు. ఈ కేసులో దూకుడు పెంచిన సిట్ ఒకవైపు నిందితులను విచారిస్తూనే.. మరోవైపు బాధితుల వాయిస్ రికార్డు చేస్తోంది. ఈ కేసులో ఇప్పటికే పలువురు ఎంపీలు, ఎమ్మెల్యేలు, రాజకీయ నాయకులు, ప్రముఖులను పిలిచి సిట్ విచారణ చేసింది.

## కేంద్రం మెడలు వంచుతాం: సీఎం రేవంత్

- బీసీల రిజర్వేషన్‌పై బీజేపీ ద్వంద వైఖరి
- బీజేపీపై మండిపడ్డ సీఎం రేవంత్ రెడ్డి
- బిల్లును రాష్ట్రపతి ఆమోదం కోసం పంపాము
- బిల్లుకు మద్దతు ఇచ్చి మాట మారుస్తున్నారు
- తెలంగాణకు ఒక న్యాయం ఉంటుందా
- సెప్టెంబర్ లోపు తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికలు
- కిషన్ రెడ్డి, బండి సంజయ్ బిల్లుకు మద్దతు తెలపాలి



ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతూ బీజేపీ నేతలు 42 శాతం రిజర్వేషన్ బిల్లుకు అసెంబ్లీలో మద్దతు ఇచ్చి.. ఇప్పుడు మాట మారుస్తున్నారని ఆరోపించారు. కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ ముస్లింల శాతాన్ని ఇందులో నుంచి తీసేయాలని అంటున్నారని రేవంత్ రెడ్డి చెప్పారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లకు ఒక న్యాయం, తెలంగాణకు ఒక న్యాయం ఉంటుందా? అని ప్రశ్నించారు. ఉత్తరప్రదేశ్, గుజరాత్, మహారాష్ట్రలో ముస్లిం రిజర్వేషన్లు ఎందుకు తొలగించడం లేదంటూ ఆయన ప్రశ్నించారు.

స్వతంత్ర నిపుణుల కమిటీ ఇచ్చిన నివేదిక ప్రకారమే తాము ముందుకు వెళ్తున్నామని రేవంత్ రెడ్డి ఢిల్లీల్లో స్పష్టం చేశారు. కులగణన సర్వేలో 3.99 శాతం మంది తమకు ఏ కులం లేదని చెప్పారన్నారు. కులగణన సర్వే డేటా కావాలంటే అసెంబ్లీలో ఆయా పార్టీల ముందు ప్రవేశపెడతామన్నారు. రిజర్వేషన్లలో మత ప్రస్తావనే లేదని, ముస్లింల పేరుతో మరోసారి రాజకీయాలు చేయాలని బీజేపీ చూస్తోందని ఆరోపించారు.

కేంద్రం బిల్లులకు త్వరగా ఆమోదం తెలిపితే సెప్టెంబర్ లోపు తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తామని రేవంత్ రెడ్డి తెలిపారు. సెప్టెంబర్ 30లోపు రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని హైకోర్టు ఆదేశించిందని గుర్తు చేశారు. బీసీ రిజర్వేషన్ల బిల్లుల ఆమోదం కోసం మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీతో కలిసి కేంద్రంపై ఒత్తిడి తీసుకొస్తామన్నారు. ప్రస్తుతం పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు జరుగుతున్నాయని, ఇదే సరైన సమయం అని రేవంత్ రెడ్డి అభిప్రాయపడ్డారు.

# బీజేపీలోకి రాజాసింగ్ రీఎంట్రీ..?

- బీజేపీలో మళ్లీ చేరేందుకు రాజాసింగ్ ప్రయత్నాలు
- మద్దతుగా నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్





(మొదటి పేజీ తరువాయి)

ఇప్పుడు ఆయన రీఎంట్రీకి మార్గం సుగమం చేస్తుందా అంటే అవుననే సమాధానమే వినిపిస్తోంది. ఈ వాదనకు మద్దతుగా నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ ఇవాళ రాజా సింగ్ గురించి కీలక వ్యాఖ్యలు చేశారు.

తెలంగాణ బీజేపీ అధ్యక్ష పదవికి రామచంద్రరావును ఎంపిక చేయడంపై తీవ్ర అసంతృప్తితో పార్టీకి రాజీనామా చేసిన గోషామహల్ ఎమ్మెల్యే రాజా సింగ్ ఆ తర్వాత పార్టీ కోరితే ఎమ్మెల్యే పదవి కూడా వదులుకుంటానని ప్రకటించారు. దీంతో ఓ దశలో గత ఎన్నికల్లో ఎంపీగా పోటీ చేసి ఓడిపోయిన మాధవీలత సైతం రేసులోకి వచ్చేశారు. ఈ నేపథ్యంలో రాజా సింగ్ ఎమ్మెల్యే పదవి విషయంలో అధిష్టానం ఎలాంటి నిర్ణయం తీసుకోకపోవడంతో ఆయన రీఎంట్రీపై ఊహాగానాలు మొదలయ్యాయి.

ఈ నేపథ్యంలో ఇవాళ నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింగ్ రాజా సింగ్ పై కీలక వ్యాఖ్యలు చేశారు. రాజా భాయ్ ఎక్కడున్నా గౌరవిస్తామంటూ ధర్మపురి అరవింద్ తెలిపారు. బీజేపీ నుంచి ఆయన సస్పెండ్ కాలేదని, కేవలం రాజీనామా మాత్రమే చేశారని గుర్తుచేశారు. అక్కడితో ఆగకుండా తిరిగి ఆయన బీజేపీలోకి రావచ్చంటూ వ్యాఖ్యానించారు. కొన్ని విషయాల్లో మనస్తాపం చెంది రాజాభాయ్ రాజీనామా చేశారని చెప్పుకొచ్చారు.

అలాగే రాజా సింగ్ రాజకీయాల కంటే సిద్ధాంతాలు ఉన్న వ్యక్తి అని ధర్మపురి అరవింద్ తెలిపారు. ఆయన పార్టీలోకి తిరిగి వచ్చేందుకు అవకాశం ఉందని తెలిపారు.

త్వరలో పార్టీ సభ్యత్వ డ్రైవ్ ఉంటుందని, అందులో మిస్డ్ కాల్ ఇస్తే చాలు తిరిగి పార్టీలోకి రావొచ్చంటూ ర్జాజా సింగ్ కు ఆయన ఆఫర్ కూడా ఇచ్చేశారు. దీంతో ధర్మపురి అరవింద్ వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. రాజా సింగ్ ను తిరిగి పార్టీలోకి రప్పించేందుకు బీజేపీలో ఓ వర్గం గట్టిగా ప్రయత్నిస్తోందన్న చర్చ నేపథ్యంలో అరవింద్ వ్యాఖ్యలకు ప్రాధాన్యం ఏర్పడింది.



## క్వాలిటీ హెల్త్ కేర్‌ని ప్రొవైడ్ చేయండి

**మేడ్చల్ - మల్కాజిగిరి కలెక్టర్ మను చౌదరి**

**మల్కాజిగిరి, విశాలభారతి:** గవర్నమెంట్ హాస్పిటల్ కి వచ్చే పేషంట్లకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా, వారికి క్వాలిటీ హెల్త్ కేర్ ని ప్రొవైడ్ చేయాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ మను చౌదరి ఆదేశాలు జారీ చేశారు. బుధవారం మల్కాజిగిరిలోని గవర్నమెంట్ హాస్పిటల్ ని ఆకస్మిక తనిఖీ చేశారు కలెక్టర్. ఆకస్మిక తనిఖీ నిర్వహించిన కలెక్టర్ హాస్పిటల్ లో ఉన్న రోగులకు అందుతున్న వసతులు, సదుపాయాలు, అవసరమైన లోటుపాట్ల విషాలపై డాక్టర్లతో సమీక్ష చేశారు. పేషెంట్లకు మెరుగైన వైద్యం అందించేందుకు అవసరమైన అంశాలపై చర్చించారు. అలాగే బ్లడ్ బ్యాంక్, అత్యాధునిక ఐసీయు, లిఫ్ట్ సదుపాయం వంటి అవసరాలను పరిశీలించిన కలెక్టర్, వీటిని తక్షణమే ఏర్పాటు చేయడానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని, హాస్పిటల్ కి వచ్చే పేషెంట్ల విషయంలో ఎటువంటి నిర్లక్ష్యం వహించవద్దని, అవసరమైన వాటిని తమ దృష్టికి తీసుకురావాలని, పెండింగ్ లో ఉన్న అన్నింటిని త్వరలోనే ఏర్పాటు చేయాలని, సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశామని మీడియాకు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ రాధిక గుప్తా, ఆర్డీవో శ్యామ్, జిల్లా వైద్యాధికారులు, హాస్పిటల్ సూపరింటెండెంట్ తదితరులు ఉన్నారు.



## ఆర్యూబి, ఆర్ఓబి పనులు త్వరగా కంప్లీట్ చేయండి

**రైల్వే అధికారులను కోరిన మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి**

**మల్కాజిగిరి, విశాలభారతి:** మల్కాజిగిరి నియోజకవర్గంలో పెండింగ్ లో ఉన్న ఆర్యూబి, ఆర్ఓబి పనులను త్వరగా కంప్లీట్ చేసి, ప్రజలు పడుతున్న బాధలను నుండి విముక్తి కల్పించాలని రైల్వే అధికారులను మల్కాజిగిరి ఎమ్మెల్యే కోరారు. బుధవారం సికింద్రాబాద్ రైల్ నిలయం, సౌత్ సెంట్రల్ రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీవాత్సవ, ప్రిన్సిపల్ చీఫ్ ఇంజినీర్ ఆంజనేయ రెడ్డి, చీఫ్ ఇంజినీర్ ఏ. హెచ్. మల్లికార్జున్ లను కలిసి గత కొన్నేండ్లుగా పెండింగ్లో ఉన్న ఆర్యూబి, ఆర్ఓబి పనులను వీలైనంత త్వరగాపనులు పూర్తి చేసి, ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి వినతి పత్రం అందజేశారు. వినతి పత్రాన్ని అందుకున్న రైల్వే జనరల్ మేనేజర్, రైల్వే అధికారులు సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు మురుగేష్, మేకల రాము యాదవ్, డోలి రమేష్, సురేందర్ రెడ్డి, శోభన్ బాబు, ప్రభాకర్, ఉస్మాన్, వంశీ ముదిరాజ్, రాజశేఖర్ రెడ్డి, వెంకటేష్, నయీం, శ్రీకాంత్ సాయి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణపై వరుణుడి ఉగ్రరూపం..!

- రాష్ట్రంలో రానున్న రోజుల్లో భారీ వర్షాలు
- బంగాళాఖాతంలో అల్పపీడన ద్రోణి
- భారత వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ
- ఆరు జిల్లాలకు అత్యంత భారీ వర్ష సూచన
- 20 సెంటీమీటర్లకు పైగా వర్షపాతం
- లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి
- జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు విజ్ఞప్తి

(మొదటి పేజీ తరువాయి)

ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు.

జిల్లాల వారీగా వర్ష సూచన వివరాలు..

అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్న జిల్లాల్లో.. ఆదిలాబాద్, కుమురం భీమ్ ఆసిఫాబాద్, మంచిర్యాల, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు. ఈ ఆరు జిల్లాల్లో అత్యధిక వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉన్నందున, ప్రజలు అత్యవసరమైతే తప్ప బయటకు వెళ్లవద్దని, సురక్షిత ప్రాంతాల్లో ఉండాలని సూచించారు.

**అతి భారీ వర్ష సూచన ఉన్న జిల్లాలు..**

నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, మహబూబ్‌నగర్, వరంగల్, హన్మకొండ.. ఈ జిల్లాల్లో కూడా భారీ వర్షాలు కురుస్తాయి కాబట్టి ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ సూచించింది.

**తీసుకోవాల్సిన జాగ్రత్తలు..**

భారీ వర్షాల దృష్ట్యా ప్రజలు కొన్ని ముఖ్యమైన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు విజ్ఞప్తి చేస్తున్నారు. లోతట్టు ప్రాంతాల ప్రజలు.. వరద ముంపునకు గురయ్యే అవకాశం ఉన్న లోతట్టు ప్రాంతాల నివాసితులు సురక్షితమైన, ఎత్తైన ప్రదేశాలకు తరలివెళ్లడానికి సిద్ధంగా ఉండాలి. విద్యుత్ స్తంభాలు, తెగిపడిన విద్యుత్ తీగలకు దూరంగా ఉండాలి. విద్యుత్ సరఫరాలో అంతరాయాలు ఏర్పడే అవకాశం ఉంది.

అత్యవసర ప్రయాణాలు ఉంటే తప్ప వాహనదారులు ప్రయాణాలు మానుకోవాలి. రోడ్లపై నీరు నిలిచి ఉన్న ప్రదేశాలలో నెమ్మదిగా, జాగ్రత్తగా వాహనం నడపాలని అధికారులు సూచించారు. కనీసం రెండు రోజుల వరకు సరిపడా తాగునీరు, ఆహార పదార్థాలు, అవసరమైన మందులను నిల్వ ఉంచుకోవాలని సూచించారు. పిల్లలు, వృద్ధుల విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించాలని.. వారిని సురక్షితంగా ఉంచేలా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఏదైనా అత్యవసర పరిస్థితి తలెత్తితే స్థానిక అధికారులు, సహాయక బృందాలకు సహకరించాల్సిన అవసరం ఉంది.

గత కొద్ది రోజులుగా రుతుపవనాలు చురుగ్గా మారడం, బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ద్రోణి ప్రభావం వల్ల ఈ వర్షాలు కురుస్తున్నాయని వాతావరణ నిపుణులు తెలిపారు. వాతావరణ పరిస్థితులను నిరంతరం పర్యవేక్షిస్తూ.. అధికారులు విడుదల చేసే హెచ్చరికలను పాటించడం ద్వారా ప్రాణ, ఆస్తి నష్టాలను నివారించవచ్చు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
గురువారం
24.07.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com
vishalabharathi Telugu Daily



## పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి



**ఆర్మూర్, విశాలభారతి:**
పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవడం వలన సీజన్ వ్యాధులు ప్రబలకుండా అరికట్టవచ్చు. నందిపేట్ గ్రామపంచాయతీ స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాసరావు ఆదేశాల మేరకు నందిపేట్ మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ పరిధిలోని అన్ని వార్డులలో బుధవారం డ్రైనేజీలను శుభ్రం చేయించారు. నీటి నిల్వ ఉన్న ప్రాంతాలలో ఆయిల్ బాల్స్ వేశారు. గ్రామ పంచాయతీ కార్యదర్శి మహేందర్, సిబ్బంది పాల్గొన్నారు.



## లారీకిందికి దూసుకెళ్లిన కారు

**రాజేంద్రనగర్, విశాలభారతి:**
ఓకారు ముందు వెళ్తున్న లారీ డ్రైవర్ అకస్మాత్తుగా బ్రేక్ వేయడంతో దాని కిందికి దూసుకెళ్లింది. ఎయిర్ బెలూన్స్ తెరుచుకోవడంతో ప్రమాదం తప్పిన ఈ ఘటన మైలార్దేవు పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని బాబూల్ రెడ్డి నగర్ లో బుధవారం ఉదయం చోటుచేసుకుంది. వివరాలు.. ఓ కారు వేగంగా వెళుతుంది. ఈ క్రమంలో బాబుల్ రెడ్డి నగర్ సమీపంలో లారీ డ్రైవర్ అకస్మాత్తుగా బ్రేకులు వేశాడు. దీంతో కారు లారీని ఢీకొట్టి కిందికి దూసుకెళ్లింది. కారులోని ఎయిర్ బెలూన్స్ తెరుచుకోవడంతో అందులో ఉన్నవారు స్వల్ప గాయాలతో బయట పడ్డారు. పోలీసులు వెంటనే స్థలానికి చేరుకొని క్షతగాత్రులను చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. కారు ఇరుక్కుపోవడంతో పోలీసులు జెసిపిని రప్పించి బయటకు తీశారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.



## ప్రజారోగ్యానికి ప్రాధాన్యత ఇవ్వండి

### ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

**రాజేంద్రనగర్, విశాలభారతి:**
ప్రజారోగ్యానికి ప్రాధాన్యత ఇవ్వాలని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పేర్కొన్నారు. వర్షాకాలంలో ప్రజలకు ఇలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఆయన బుధవారం రాజేంద్రనగర్ లోని తన క్యాంపు కార్యాలయంలో జీహెచ్ఎంసీ, హెచ్ఎండబ్ల్యుఎస్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. వర్షాకాలం దృష్ట్యా ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. వర్షాకాలంలో తలెత్తే డ్రైనేజీ సమస్యలపై అప్రమత్తంగా ఉండాలని అధికారులను ఆదేశించారు. ఎక్కడైనా డ్రైనేజీ బ్లాక్ అయినా, లేదా ఓవర్‌ఫ్లో అయినా తక్షణమే పరిష్కరించాలని సూచించారు. అంతేకాకుండా వివిధ అభివృద్ధి పనులలో పెండింగ్‌లో ఉన్న వర్క్‌లను త్వరితగతిన పూర్తి చేయాలని, ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని స్పష్టం చేశారు. వర్షాకాలంలో ప్రజల ఆరోగ్యం, భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ఈ సమావేశంలో జీహెచ్ఎంసీ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ రవి కుమార్, హెచ్ఎం డబ్ల్యూ ఎస్ జనరల్ మేనేజర్ సాయి లక్ష్మి పాల్గొన్నారు.



## రౌడీ షీటర్స్ కు కౌన్సిలింగ్

### వనస్థలిపురం ఏసిపి కాశి రెడ్డి

**పెద్ద అంబర్ పేట్, విశాలభారతి:**
హయత్ నగర్ పోలీస్ స్టేషన్ నందు రానున్న బోనాల పండుగ సందర్భంగా రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఎ సి పి కాశి రెడ్డి మాట్లాడుతూ.. రాచకొండ కమిషనర్ సుధీర్ బాబు ఐపిఎస్ ఆదేశాల మేరకు ఎల్ బీ నగర్ డీసీపీ పర్యవేక్షణలో రానున్న బోనాలు సందర్భంగా హయత్ న గర్ పోలీస్ స్టేషన్ ల్లో రౌడీ షీటర్స్ కి కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగిందని వనస్థలిపురం ఏసీపీ కాశిరెడ్డి అన్నారు, ఈ కార్యక్రమం లో హయత్ నగర్ ఇన్స్పెక్టర్ పల్స నాగరాజ్ గౌడ్, డి ఐ సంతోష్ కుమార్, అడ్మిన్ ఎస్ ఐ వెంకట్ రెడ్డి, ఎస్ ఐ లక్ష్మి నారాయణ పోలీస్ స్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## మొక్కలు నాటడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత

### గున్గల్ గ్రామపంచాయతీలో వన మహోత్సవ కార్యక్రమం

### హాజరైన ఎంపీడీవో రాధారాణి

**ఇబ్రహీంపట్నం, విశాలభారతి:**
పర్యావరణ పరిరక్షణలో భాగంగా మొక్కలు నాటడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని యాచారం ఎంపీడీవో రాధారాణి అన్నారు. బుధవారం యాచారం మండలంలోని గున్గల్ గ్రామపంచాయతీలో వన మహోత్సవాన్ని పురస్కరించుకుని మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ కనీసం ఒక మొక్కను నాటి పరిరక్షించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శోభారాణి , మండల విద్యాధికారి పాండురంగారెడ్డి , సిసి జయంతి , పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వరద నివారణపై ముందస్తు చర్యలేవీ?

- బాధితులకు తక్షణమే న్యాయం చేయాలి
- ముంపు బాధితులకు శాశ్వత పరిష్కారం చూపాలి
- మాజీ జెడ్పీటిసి పాల్వంచ దుర్గ



**మణుగూరు, విశాలభారతి:**
పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు తప్పిదం వల్లనే మండల ప్రజలకు విప త్తు సంభవించిందని, ప్రతి సంవత్సరం ప్రజలు వర్షాకాలంలో వరదలతో ఇబ్బందులు పడుతున్న వరద నివారణ పై ప్రభుత్వం ముందస్తు చర్యలు ఎందుకు చేపట్ట లేదని మాజీ జెడ్పీటిసి పాల్వంచ దుర్గ ప్రశ్నించారు. మంగళవారం ఆమె సామాజిక కార్య కర్త, న్యాయవాది కర్నె రవి తో కలసి ముంపునకు గురైన ఆదర్శ నగర్, సుందరయ్య నగర్, కాళీ మాత ఏరియా, బాలాజీ నగర్, వినాయక నగర్ లలో పర్యటించి ప్రజల ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు.
అనంతరం ఆమె మీడియాతో మాట్లాడారు. విపత్కర పరిస్థితుల్లో అప్రమ త్తం గా ఉండి ప్రజలకు మేము న్నామనే భరోసా కల్పించా ల్సిన పాలకులు ప్రజలను ఆదుకోవడంలో పూర్తిగా వైఫల్యం చెందారని ఆరోపించారు. కోట్లాది రూపాయల అభివృద్ధి చేస్తున్నామని చెబుతున్న పాలకులు ప్రతి సంవత్సరం కట్టవాగు, మెట్టవాగు వరదలతో ముంపుకు గురయ్యే ప్రజలను ఎందుకు ఆదుకోవడం లేదన్నారు. కాంట్రాక్టర్లపై ఉన్న శ్రద్ధ ప్రజలపై లేదన్నారు. హడావుడిగా చేసిన వాగు పను లతో చెత్త పేరుకుపోయి నీరు ముందుకు కదలని పరిస్థితి నెల కొందన్నారు. మంగళవారం కురి సిన వర్షంతో లోతట్టు ప్రాంత ప్రజ లు మరోసారి నిరాశ్రయులుగా మారారన్నారు. ఇప్పటికైనా వారికి వరదల నుండి శాశ్వత పరిష్కారం చూపాలన్నారు. వరద బాధితులకు మనోధైర్యం కల్పించాల్సిన ప్రజాప్రతినిధులు నేడు అడ్రస్ లేకుండా పోయారని ఎద్దేవా చేశారు.

## హలో మాదిగ.. ఈ నెల 25న ఛలో గోదావరిఖని.!



### కొత్తగూడెం రిజియన్ ఇంచార్జీ కాజీపేట కృష్ణ

**మణుగూరు, విశాలభారతి:**
ఈ నెల 25న గోదావరిఖనిలోని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు, పద్మ శ్రీ అవార్డు గ్రహీత, అణగారిన వర్గాల ఆశాజ్యోతి మాన్య మంద కృష్ణ మాదిగ కి సింగరేణి మాదిగ ఎంప్లాయిస్ అసోషియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మాన కార్యక్రమం జరుగుతుందని, పెద్ద ఎత్తున మాదిగ అనుబంధ సంఘాల నేతలు తరలి రావాలని కొత్తగూడెం రిజియన్ ఇంచార్జీ కాజీపేట కృష్ణ బుధవారం ప్రకటనలో పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండు దశాబ్దాల క్రితమే సింగరేణిలో పర్యటించి మాదిగ ఎంప్లాయిస్ ఎదుర్కొంటున్న సమస్యలను స్వయంగా పరిశీలించారని పేర్కొన్నారు. సింగరేణిలో కూడా మాదిగ ఎంప్లాయిస్ స్థాపనకు మంద కృష్ణ ఆదేశానుసారమే అసోసియేషన్ స్థాపించడం జరిగిందని తెలిపారు. మాదిగ ఉద్యోగులకు సింగరేణిలో కొండంత అండగా నిలిచి నేనున్నానంటూ బెల్లంపల్లి నుండి కొత్తగూడెం వరకు భరోసా యాత్రను సాగించిన మాన్యులు మందకృష్ణ మాదిగ కు పద్మశ్రీ అవార్డు వచ్చిన సందర్భంగా భారీ సన్మాన సభ ఈ నెల 25న సాయంత్రం 4 గంటలకు ఆర్కే గార్డెన్స్ లో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి చొప్పదండి దుర్గప్రసాద్, అధ్యక్షులు బొంకూరి మోహన్ ఆధ్వర్యంలో నిర్వహించబడుతుందని కొత్తగూడెం రీజియన్ ఇంచార్జ్ కాజీపేట కృష్ణ వెల్లడించారు. ఈ భారీ సన్మాన బహిరంగ సభ కు మాదిగ అనుబంధ సంఘాల నాయకులు, మాదిగ సింగరేణి ఎంప్లాయిస్, పదవి విరమణ పొందిన కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.


## పిడుగుపాటుకు గురై యువకుడు మృతి



**వాజేడు, విశాలభారతి:**
పిడుగుపాటుకు గురై యువకుడు మృతి చెందిన సంఘటన ములుగు జిల్లా వాజేడు మండల పరిధిలోని పెద్ద గొల్లగూడెం గ్రామ సమీపంలో సంఘటన జరిగింది. బంధువులు తెలిపిన వివరాల ప్రకారం బుధవారం సుమారు 12 గంటల సమయంలో పేరూరు గ్రామానికి చెందిన తోటపల్లి వేణు (20) అనే యువకుడు ద్విచక్ర వాహనంపై పేరూరు నుండి ఏటూర్ నాగారం వెళ్తుండగా పెద్ద గొల్లగూడెం గ్రామ శివారులో పిడుగుపాటు గురై అక్కడికక్కడే మృతి చెందారు. ఇది తెలుసుకున్న బంధువులు ప్రమాదానికి గురైన ఆ యువకుడు వైద్యశాలకు తరలించారు అక్కడి వైద్యులు మహేందర్ ఇప్పటికే మృతి చెందారని తెలిపారు దీనితో వాజేడు పోలీసులు ఏటూరు నాగారం ప్రభుత్వ వైద్యశాలకు పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. నాన్న తమ్ముడు దగ్గరికి వెళ్లి వస్తానని చెప్పి క్షణాల్లో మృతి చెందడంతో తల్లిదండ్రులు కన్నీరుగా విలపిస్తున్నారు.

# వన మహోత్సవంలో భాగంగా అధిక సంఖ్యలో మొక్కలు నాటాలి

- అధికారులతో జిల్లా కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్
- వన మహోత్సవంలో ప్రజాప్రతినిధులు, స్థానిక పౌరులను భాగస్వామ్యం చేయాలి
- నాటిన ప్రతి మొక్కను బ్రతికించాలని కలెక్టర్ ఆదేశాలు




**ఇబ్రహీంపట్నం, విశాల భారతి:**
వర్షాలు కురుస్తున్న సందర్భంగా వన మహోత్సవంలో భాగంగా రంగారెడ్డి జిల్లాలో పెద్ద ఎత్తున మొక్కలు నాటాలని జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి జిల్లా అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టర్ నారాయణ రెడ్డి క్యాంప్ కార్యాలయం నుండి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వన మహోత్సవం ఏర్పాట్ల గురించి చర్చించారు.
ఇందిరమ్మ ఇండ్లు, సంక్షేమ హాస్టళ్లలో వసతులు, రేషన్ కార్డుల జారీపై జిల్లా అధికారులు, ఆర్డీఓలు, ఎంపీడీఓలు, తహశీల్దార్లు, మున్సిపల్ కమిషనర్లతో సమీక్ష నిర్వహించారు.
ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. వన మహోత్సవంలో ప్రజాప్రతినిధులు, స్థానిక పౌరులను భాగస్వామ్యం చేయాలన్నారు.
వారం లోగా ఆయా శాఖలకు ఇచ్చిన లక్ష్యాలకు అనుగుణంగా 100 శాతం మొక్కలు నాటాలని, జియో ట్యాగింగ్ చేయడంతో పాటు నాటిన ప్రతి మొక్క బ్రతకాలని కలెక్టర్ అన్నారు.
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఇందిరమ్మ ఇళ్లకు అధిక ప్రాధాన్యత ఇస్తూ, ప్రభుత్వ నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని, బేస్‌మెంట్ లెవల్ పూర్తయిన ఇళ్లకు సోమవారం నాటికి నగదు జమ చేయాలని, చెల్లింపులు విఫలమైన వాటిని తిరిగి పరిశీలించాలని కలెక్టర్ సంబంధిత అధికారిని ఆదేశించారు. ముఖ్యంగా ఈ నెల 25 నుంచి ఆగస్టు 10 వరకు రేషన్ కార్డుల జారీ ఉన్నందున, వీలైనంత త్వరగా జిల్లాలో దరఖాస్తుల ధృవీకరణ ప్రక్రియను పూర్తి చేయడంతో పాటు కార్డుల జారీకి ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ సూచించారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
గురువారం
24.07.2025
హైదరాబాద్
epaper.vishalabharati.com
www.vishalabharati.com
vishalabharathi Telugu Daily



## నిరంతరంగా కరెంటు ఇవ్వడానికి మా కృషి

**దేవరుప్పుల, విశాలభారతి:**
మండలంలోని పలు సబ్ స్టేషన్లలో నిరంతరంగా కరెంటు సప్లై చేయడానికి మా యొక్క కృషి అని డిఈ ఆపరేషన్ జనగాం లక్ష్మీనారాయణ గారు అన్నారు. ఇందులో భాగంగా ఈరోజు సింగరాజుపల్లి సబ్‌స్టేషన్ నుండి చిన్నమడూరు సబ్‌స్టేషన్‌కు ఇంటర్‌లింకింగ్ 33 కెవి లైన్‌కు 68 లక్షలు ఖర్చుతో లైన్ ను ఛార్జ్ చేశా మని తెలిపారు. ఈ లైన్ వలన చిన్నమడూర్ సింగరాజుపల్లి సబ్ స్టేషన్ కింద ఉన్న గ్రామాలకు నిరంతరాయంగా సప్లై ఇవ్వడానికి ఉపయోగపడుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో డిఈ



మార్ట్ జనగాం శ్రీ విజయ్ కుమార్, ఏడిఈ దేవరుప్పుల అనిల్ కుమార్,ఎఈ నర్సిములు, ఏఈ కన్ స్ట్రెక్షన్ రమేష్, మరియు సింగరాజుపల్లి సబ్ స్టేషన్ కు సంబంధించిన సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కాలనీ సమస్యలపై ఎమ్మెల్యేకి వినతిపత్రం అందజేత

- కాలని అధ్యక్షులు వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ సభ్యులు

**పెద్ద అంబర్ పేట్, విశాలభారతి:**
పెద్ద అంబర్పేట్ మున్సిపాలిటీ లోని మూడవ వార్డు పసుమముల శ్రీనగర్ కాలనీ నందు ఉన్నటువంటి కాలనీ సమస్యలపై ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డిని తొర్రూర్ క్యాపు కార్యాలయం నందు మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీనగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు సోమయ్య మాట్లాడుతూ.... పెద్ద అంబర్పేట్ మున్సిపాలిటీ మూడో వార్డు పసుమముల గ్రామం శ్రీనగర్ కాలనీ నందు అసంపూర్తిగా ఉన్నటువంటి డ్రైనేజ్ అవుట్లెట్,సిసి రోడ్డు, కమ్యూనిటీ హాల్ నిర్మాణం చేపట్టాలని స్థానిక ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డిని తన క్యాంప్ కార్యాలయం నందు కలిసి వినతి పత్రం అందజేయడం జరిగిందని తెలిపారు, ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి సానుకూలంగా స్పందించి



కాలనీలో ఉన్నటువంటి సమస్యలపై తగిన చర్యలు తీసుకోవాలని పెద్ద అంబర్పేట్ మున్సిపాలిటీ కమిషనర్ ను ఆదేశించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పెద్ద అంబర్పేట మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొత్తపల్లి జైపాల్ రెడ్డి, స్థానిక మాజీ కౌన్సిలర్ రామలింగం, శ్రీనగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ చైతన్య, ప్రధాన కార్యదర్శి పాషా, కోశాధికారి అరవింద్, జాయింట్ సెక్రెటరీ శ్రీనివాస్ (హెచ్ డి ఎఫ్ సి ), కల్చరల్ సెక్రెటరీ శ్రీకాంత్, కమిటీ మెంబర్ వెంకటరమణ, రామకృష్ణ తో పాటు కాలనీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## వెలగని వీధి దీపాలు



**పట్టించుకోని పంచాయతీ కార్యదర్శి**
**వారం రోజులుగా వెలగని వీధి దీపాలు**
**సమస్యను పరిష్కరించే వారేరి**

**ఇబ్రహీంపట్నం, విశాలభారతి:**
యాచారం మండలంలోని నందివనపర్తి గ్రామంలో 8 వ వార్డులో గత కొన్ని రోజులుగా వీధి దీపాలు వెలగక కాలనివాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రాత్రి సమయంలో ఇళ్లలో నుంచి బయటకు రావాలంటేనే కష్టంగా ఉందని వాపోతున్నారు. పంచాయతీ కార్యదర్శికి ఎన్ని సార్లు మొర పెట్టుకున్న పట్టించుకోవడం లేదని అంటున్నారు. రాత్రి సమయంలో ఇళ్లలో నుంచి బయటకు రావాలంటే తీవ్ర భయాందోళ చెందుతున్నట్లు చెప్పారు. అంతేగాకుండా చినుకు పడితే చాలు విద్యుత కోతలు కూడా అధికంగా ఉన్నాయని చెబుతున్నారు. దీంతో ఏమి చేయాలో దిక్కుతోచడం లేదని ప్రజలు వాపోతున్నారు. దీనికి తోడు కాలనిలో వీధి దీపాలు వెలగడం లేదని విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి కాలనిలో వీధిదీపాలు ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

# ట్రాఫిక్ ఇబ్బందులకు చెక్

- ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రవీందర్ ఆదేశాలతో అడ్మిన్ ఎస్ఐ మల్లయ్య చర్యలు

**మేడిపల్లి, విశాలభారతి:**
పీర్జాదిగూడ కమాన్ సమీపంలో రోడ్డుపై ఏర్పడిన పెద్ద గుంత వాహనదారులకు తీవ్ర అసౌకర్యాన్ని కలిగించింది. ఈ గుంత కారణంగా ట్రాఫిక్ జామ్ ఏర్పడి వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. ఉదయం పీక్ అవర్‌లో వందలాది వాహనాలు నిలిచిపోయాయి.

ఈ విషయం ట్రాఫిక్ శాఖ దృష్టికి వెళ్లిన వెంటనే ఘట్కేసర్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రవీందర్ తక్షణమే స్పందించారు. ఆయన ఆదేశాల మేరకు అడ్మిన్ ఎస్ఐ మల్లయ్య మరియు ట్రాఫిక్ సిబ్బంది సంఘటితంగా స్పందించి, సంబంధిత ప్రాంతానికి చేరుకున్నారు.

వారు రోడ్డులో ఏర్పడిన గుంతను తక్షణమే




పూడ్చడం, అక్కడి వాటర్ లాగిన్‌ను శుభ్రపరచడం ద్వారా ట్రాఫిక్‌ను క్రమబద్ధంగా ప్రవహించేలా చేశారు. వాహనదారులు అధికారులు తీసుకున్న తక్షణ చర్యలను అభినందిస్తున్నారు.

ఇటువంటి సమస్యలు మున్ముందు తలెత్తకుండా శాశ్వత పరిష్కారాలు తీసుకోవాలంటూ స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

# విద్యారంగాన్ని విస్మరిస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు

**బయ్యారంలో విద్యాసంస్థల బంద్ విజయవంతం**

**బయ్యారం, విశాలభారతి:**
తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ విద్యా రంగాన్ని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విస్మరిస్తున్నాయని, ప్రభుత్వ విద్య రంగాన్ని బలోపేతం చేయడంలో నిర్లక్ష్యం వహిస్తున్నాయని పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ దేవేందర్, పిడిఎస్యు జిల్లా సహాయ కార్యదర్శి మునగాల మహేష్, ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి మాగం లోకేష్, ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి రాకేష్ లు విమర్శించారు. రాష్ట్రవ్యాప్తంగా ఈరోజు ప్రభుత్వ రంగ విద్యాసంస్థల్లో నెలకొని ఉన్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ విద్యాసంస్థల బందుకు పిలుపునివ్వడం జరిగింది. ఈ బంద్ కార్యక్రమం మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థల్లో విజయవంతంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ....

ప్రభుత్వ విద్యారంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేస్తూ, ప్రైవేటు, కార్పొరేటు విద్యాసంస్థలను రాష్ట్ర ప్రభుత్వం పెంచి పోషిస్తుందని, అందులో భాగంగా ప్రైవేట్ కార్పోరేట్ విద్యాసంస్థలో పేద విద్యార్థుల తల్లిదండ్రుల నుండి ఫీజుల దోపిడీ చేస్తున్నాయని వారు అన్నారు. ఫీజుల నియంత్రణ చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, ఇప్పటికైనా ప్రైవేట్,




విద్యాసంస్థల్లో ఫీజుల నియంత్రణ చట్టం తీసుకురావాలని, రాష్ట్రవ్యాప్తంగా ఖాళీగా ఉన్న టీచర్, ఎంఈవో, డిఈవో పోస్టులు భర్తీ చేయాలని వారు డిమాండ్ చేశారు. ఎన్నికల్లో హామీ ఇచ్చిన విధంగా ఇంటర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయాలని, సుమారు నాలుగు సంవత్సరాల కాలం నుండి పేద విద్యార్థులకు చెల్లించాల్సిన స్కాలర్షిప్స్, ఫీజు రియంబర్స్మెంట్ ను విడుదల చేయకుండా తాత్సరం చేయడం దుర్మార్గమని ఆవేదన వ్యక్తం చేశారు. అన్ని ప్రభుత్వ విద్యా సంస్థలకు మౌళిక సదుపాయాలు కల్పించి, నిధులు ఇవ్వాలని, పెండింగ్ మెస్, కాస్మోటిక్ ఛార్జీలను విడుదల చేయాలని,అద్దె భవనాలలో నడుస్తున్న వసతి గృహాలకు స్వంత భవనాలు నిర్మించాలని వారు డిమాండ్ చేశారు. గురుకులాలలో అశాస్త్రీయం గా తీసుకు వచ్చిన సమయపాలనను మార్చాలి. సుదూర ప్రాంతాల నుండి వస్తున్న పేద విద్యార్థి, విద్యార్థినీలకు ఉచిత ఆర్టీసీ బస్సు పాస్ లు ఇవ్వాలని వారు అన్నారు. కార్యక్రమంలో వామపక్ష విద్యార్థి సంఘం నాయకులు నవీన్, విద్యాసాగర్, సంతోష్, వినోద్, క్రాంతి, ప్రేమ్, మనోజ్, పృధ్వి, చింటూ, భవాని, స్రవంతి, శ్రీదేవి, సందీప్, రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఫ్లై ఓవర్లును ఆకస్మికతనికి చేసిన హైడ్రా కమిషనర్ రంగనాథ్

**రాజేంద్రనగర్, విశాలభారతి:**
గత నాలుగు ఐదు రోజుల నుంచి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు నగరంలోని పలు ఫ్లై ఓవర్లు నీటితో నిండిపోయి ట్రాఫిక్ పూర్తిగా స్తంభించిపోతున్న ఈ నేపథ్యంలో ఈ విషయంపై నగరంలోని పలు ఫ్లై ఓవర్లను ఆకస్మిక తనిఖీ మీ నిర్వహించిన హైడ్రా కమిషనర్ రంగనాథ్ రాజేంద్రనగర్ ప్రాంతంలోని ఆరంగ చౌరస్తా అలాగే జూపార్కు దగ్గర ఫ్లైఓవర్పై నిలిచిపోతున్న నీటిపై ఆయన సమీక్షించారు. ఈ నేపథ్యంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ నగరంలో అనేకమైన ఫ్లైఓవర్లు నిర్మించినప్పుడు సరైన పద్ధతిలో నిర్మించకపోవడం అలాగే వాటిపై ఉన్న రైన్ పైపులు మట్టితో మూసుకుపోవడంతో ఫ్లై ఓవర్లపై నీరు నిలుస్తుందని దీనివలన ట్రాఫిక్ పూర్తిగా స్తంభించి పోవడంతో వాహనదారులు ఇబ్బందులకు గురవుతున్నారని ఆయన గ్రహించారు వీటిపై మీరు నిలవకుండా సంబంధిత అధికారులతో చర్చలు జరిపి వీలైనంత త్వరలో ఈ సమస్యకు పరిష్కారాన్ని చూపుతానని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. వాటిపై ఉన్న సమస్యలను వీలైనంత త్వరలో పూర్తి చేస్తామని ఫ్లై ఓవర్ పై ఉన్న రైన్ పైపులను పునరుద్ధరిస్తామని నగర నలుమూలల ఎలాంటి సంఘటనలు చోటు చేసుకోకుండా చర్యలు తీసుకుంటామని ఆయన ఈ సందర్భంగా తెలిపారు.



## మినీగూడ్స్ డ్రైవర్స్, ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షులుగా నందగిరి వెంకటేష్

**చౌటుప్పల్, విశాలభారతి:**
మండలంలో చౌటుప్పల్ మినీగూడ్స్ డ్రైవర్స్ ఓనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎన్నికలు నిర్వహించగా రెడ్డిబావి గ్రామానికి చెందిన నందగిరి వెంకటేష్ అత్యధిక ఓట్లు సాధించి నూతన అధ్యక్షులుగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా అసోసియేషన్ సభ్యులందరూ కలిసి నూతన అధ్యక్షులుగా ఎన్నికైన నందగిరి వెంకటేష్ ను ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మినీ గూడ్స్ డ్రైవర్స్ ఓనర్స్ సమస్యల పరిష్కారానికే నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. నాపై నమ్మకం ఉంచి గెలిపించిన వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ మాజీ అధ్యక్షులు వర్ధన్ శంకర్ యాదవ్, బోయపల్లి ప్రసాద్ ,బొంగు లక్ష్మయ్య తదితర అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.



## ఆంగ్ల మాధ్యమం పుస్తకాల పంపిణీ

**దేవరుప్పుల విశాలభారతి:**
మండలం సింగరాజుపల్లి గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో 55 మంది విద్యార్థులకు దేవరుప్పుల గ్రామానికి చెందిన నీలారపు వెంకన్న ఆంగ్ల మాధ్య పుస్తకములను పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వెంకన్న మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదువుకున్నట్లయితే పాఠ్య పుస్తకాలను త్వరగా నేర్చుకోగలరు, విద్యార్థులు దాతలు అందించిన సహకారంలో వారు పాఠ్యాంశాలను ఆకలింపు చేసుకుని, మంచి ఫలితాలు సాధించుటకు కృషి చేయాలని ప్రైవేట్ బడి పిల్లల కంటే ప్రభుత్వం బడి పిల్లలు అన్ని రంగాలలో ముందు ఉంటారని కొనియాడార్, ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు అంబటి అంజయ్య, అధ్యక్షతనలో జరగగా, కార్యక్రమంలో మాధవి చైతన్య సునీత శ్రావణి తదితరులు పాల్గొన్నారు. తద్వారా దాతలను ఘనంగా సన్మానించారు.



- అధ్వానంగా మారిన మేడిపల్లి నక్కర్త 12వార్డు కాలని
- గ్రామ పంచాయతీ అధికారులు స్పందించి సమస్యకు పరిష్కారం చూపాలని వేడుకోలు

## వర్షపు నీటితో కాలనీవాసులు ఇబ్బందులు

**ఇబ్రహీంపట్నం, విశాలభారతి:**
యాచారం మండలంలోని మేడిపల్లి నక్కర్త లోని 12 వార్డ్ కాలనీలో వర్షానికి నిలిచిన నీటితో కాలనీవాసులు ఇబ్బందులు పడుతున్నారు. గత కొన్ని రోజుల నుంచి కురుస్తున్న వర్షానికి పారిన నీరంతా దిగువ ప్రాంతానికి వెళ్లకుండా కొందరు ఎక్కడికక్కడ అడ్డుకట్ట వేయడంతో నీరంతా నిలిచిపోయి కుంటను తలపిస్తుంది. ఇళ్ల మధ్యలో పెద్ద ఎత్తున నీరు చేరడంతో కొందరి ఇళ్ళకు వెళ్లడానికి పడరాని పాట్లు పడుతున్నారు. చేసేదేమీ లేక నీటిలో నుంచి వెళ్లాల్సిన దుస్థితి నెలకొంది. ప్రజా ప్రతినిధులకు తమ కాలనీ కేవలం ఎన్నికల సమయంలో మాత్రమే గుర్తుకొస్తుందని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా గ్రామ పంచాయతీ అధికారులు స్పందించి సమస్యకు పరిష్కారం చూపాలని కోరుతున్నారు. వర్షా కాలంలో నీటి నిల్వ ప్రజలకు ఎన్నో అసౌకర్యాలను కలిగించడంతోపాటు, రోగాలు వ్యాప్తికి అవకాశమిచ్చే పరిస్థితులను సృష్టిస్తుందనీ కాలనివాసూలు ఆవేదన చెందుతున్నారు.



## ప్రజా పాలన అంటే ప్రజల వద్ద నే పాలన

**నాచారం, విశాలభారతి:**
గ్రీనహిల్స్ కాలనీ పేస్ 2 కి శాశ్వత పరిష్కారం చేసిన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కప్పర సాయి కిరణ్ గౌడ్ వర్షల వాళ్ళ లోతట్టు ప్రాంతాల ఇళ్ళలోకి నీరు వస్తున్న సమస్య లని అధికారుల దృష్టకి తీసుకెళ్లినా మల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కప్పర సాయి కిరణ్ గౌడ్ అధికారులతో పాలు కాలనీ లు సదర్శించడం జరిగింది అలాగే పాలు కాలనీ లో మంజూరు ఐనా పనులను తొందరగా పూర్తి చేయాలనీ కాంట్రాక్టర్లు కు ఆదేశాలు ఇచ్చిన కాప్రా కమిషనర్ జగన్ ఈ కార్యక్రమం లో కాప్రాఏసీపీ మోహన్ డి ఈ రూప ఏఈ స్రవంతి వాటర్ బోర్డు ఏఈ శ్రీరాజ్ మరియు కాలనీ అధ్యక్షులు విజయ్ అల్తాఫ్ మురళి మరియు కాలనీ వాసులు పాల్గొన్నారు.

Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gaddam Shyam. RNI No - APTEL/2010/32877.